క్లుప్తంగా

ఎల్‌వోసీ అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పట్టణానికి చెందిన పులి రాజిరెడ్డికి మంగళవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రూ.2లక్షల విలువ గల ఎల్‌వోసీ చెక్కును అందించారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందేందుకు వీలుగా ఈ ఎల్‌వోసీ అందించినట్లు పేర్కొన్నారు. ఓదెల మల్లికార్జున ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షకు పలు పార్టీల మద్దతు

గోదావరిఖనిటౌన్: ఎస్సీల ఏబీసీడీల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని పట్టణ కార్పొరేషన్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ నాయకులు పదిరోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షకు పలు పార్టీలు మద్దతు తెలిపాయి. ఎమ్మార్పీఎస్ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య, టీడీపీ నాయకులు కోటగిరి పాపయ్య, ఇరికిల్ల కనుకయ్య, బీఎస్పీ నాయకులు బచ్చలి రాజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు దాసరి ఎల్లయ్య, కనుకుంట్ల రమేశ్, దళిత సంఘాల నాయకులు కన్నూరి ధర్మేందర్, వడ్లూరి శ్రీనివాస్, కాసిపేట రాజయ్య, బాపు, ముల్కల శ్రావణ్, గద్దల అనిల్‌కుమార్, మల్లేశ్, అనిత, ఫారూఖ్ పాల్గొన్నారు.

డీజే ఆపరేటర్లకు కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లకు మంగళవారం టూటౌన్ సీఐ వేణుగోపాల్ కౌన్సెలింగ్ నిర్వహించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీజేలను కిరాయి ఇవ్వొద్దని ఆదేశించారు. ఈ మేరకు 8 మంది డీజే ఆపరేటర్లను రామగుండం మండలం ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రాజమౌళి

రామగుండం: రామగుండం సండే మార్కెట్‌కు చెందిన ఓదెల రాజమౌళిని కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు మంగళవారం డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్ నియామక ఉత్తర్వులు అందజేశారు.

ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా చేయాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాస్‌రావు కోరారు. మండల కేంద్రంతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, జిల్లా బాధ్యులు రవిప్రసాద్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శి వెంకట్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

సుల్తానాబాద్: పట్టణానికి చెందిన నాంపల్లి సిద్ధార్థ (4వ తరగతి) గత నెలలో పెద్దపల్లిలో జరిగిన క్రీడా పాఠశాలల ఎంపికలో ప్రతిభ కనబరిచి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపికయ్యాడు. అదేవిధంగా పట్టణానికి చెందిన ఎండీ మునీబ్ (7వ తరగతి) సిరిసిల్ల వాలీబాల్ అకాడమీకి ఎంపికయ్యాడు. వీరిని సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరగోని రవీందర్‌గౌడ్ సన్మానించారు. అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్, పురం రమణ, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ

ఎలిగేడు: మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల హెచ్‌ఎంలుగా బదిలీపై వచ్చిన వారు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఎలిగేడు జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా దేవేందర్‌రావు, సుల్తాన్‌పూర్ హెచ్‌ఎంగా నరేంద్రచారి, ధూళికట్ట హెచ్‌ఎంగా సదయ్య పాఠశాలల్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

మహిళల రక్షణ కోసమే షీటీం



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

పెద్దపల్లిరూరల్: మహిళల రక్షణ కోసమే షీటీం బృందాలు ప్రత్యేకంగా పనిచేస్తున్నాయని, మహిళలు వినియోగించుకోవాలని షీటీం సభ్యురాలు స్నేహలత కోరారు. పెద్దపల్లి బస్టాండ్ వద్ద సోమవారం మహిళలు, ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు. సంఘటనలపై షీటీంకు సమాచారం అందించే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.



రామగిరి: సెంటినరీకాలనీలో శివాజీ గణేశ్ యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడు



కోల్‌సిటీ: మెడికల్ కాలేజీలో గణనాథుడికి పూజలు



ఫెర్టిలైజర్‌సిటీ: లక్ష్మీపురంలో..

కొలువైన గణనాథుడు

జిల్లాలోని మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల్లో గణపతి నవరాత్రోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి పర్వదినం సందర్భంగా వీధుల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో గణపతులు కొలువుదీరారు. మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద భజనలు చేశారు. కొన్ని ఏరియాల్లో నిత్య అన్నదానం ప్రారంభించారు. - సాక్షి నెట్‌వర్క్



సుల్తానాబాద్: గణేశ్‌నగర్‌లో నిత్య అన్నదానం



కమాన్‌పూర్: గుండారంలో..



ఎలిగేడు మండలం ధూళికట్టలో..



జ్యోతినగర్: పూజల్లో ఎన్టీపీసీ సీజీఎం కేదార్ రంజన్ పాండు



జ్యోతినగర్: హిందూవాహిని వినాయకుడు



ముత్తారం మండలం లక్కారంలో..



రామగుండం: గణపతి పూజలో భక్తులు



కాల్వశ్రీరాంపూర్: పూజల్లో ఎంపీపీ సంపత్‌యాదవ్



యైటింక్లయిన్‌కాలనీ: కాలనీలో వెలిసిన గణనాథుడు



జ్యోతినగర్: ఎన్టీపీసీ పీటీఎస్‌లో..

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్

మంథని: కాంగ్రెస్ మంథని మండల మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు సెగ్గెం రాజేశ్ బీఆర్‌ఎస్ చేరారు. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. జెడ్పీచైర్మన్ పుట్ట మధు, తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి అవార్డుకు దామోదర్ ఎంపిక



ఆహ్వాన పత్రిక అందుకుంటున్న దామోదర్

గోదావరిఖనిటౌన్: బెస్ట్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ జాతీయ అవార్డుకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కొండ దామోదర్ ఎంపికైనట్లు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఆహ్వాన పత్రాన్ని దామోదర్‌కు హైదరాబాద్‌లోని కార్యాలయంలో అందజేశారు. అక్టోబర్ 15న న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

నేషనల్ కార్మికరత్న అవార్డుకు ఎంపిక



ఆహ్వానపత్రం అందిస్తున్న రాధాకృష్ణ

యైటింక్లయిన్‌కాలనీ: బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అందిస్తున్న నేషనల్ అవార్డు–2023కు గాను జరుపుల ఉమేశ్‌రావు కార్మికరత్న అవార్డుకు ఎంపికైనట్లు జాతీయ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో ఆహ్వానపత్రం అందజేశారు. అక్టోబర్ 15న న్యూఢిల్లీలో నిర్వహించనున్న ఆల్ ఇండియా బహుజన రైటర్స్ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డు అందజేయనున్నట్లు చెప్పారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

రామగిరి: సెంటినరీకాలనీలో సోమవారం వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు, ఆర్జీ–3 సేవా సమితి అధ్యక్షురాలు ఎస్.అలివేణి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఎస్‌వోటూ జీఎం రఘుపతి, పర్యావరణ అధికారి రాజారెడ్డి, డీవైపీఎం కె.మారుతి, సీనియర్ సెక్యూరిటీ అధికారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. పన్నూర్ ఎంపీటీసీ–2 కొప్పుల గణపతి ఆధ్వర్యంలో 200 మట్టి వినాయకులను కాలనీవాసులకు, పరిసర ప్రాంత ప్రజలకు ఉచితంగా అందజేశారు. నాయకులు కోట రవీందర్, పబ్బతి రాధ, సదానందం, సారయ్య, పోచం పాల్గొన్నారు.



ధర్మారం: మట్టి ప్రతిమలు పంపిణీ

గ్రామాల్లో..

ధర్మారం: మండలంలోని బొమ్మారెడ్డిపల్లి, ధర్మారంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మునీందర్‌రెడ్డి సోమవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

సంక్షిప్త వార్తలు

✦ఉద్యమకారులను గుర్తించిన సోనియా

పెద్దపల్లిరూరల్: ప్రత్యేకరాష్ట్ర సాధనకోసం పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ గుర్తించి కాంగ్రెస్ విజయభేరి సభలో ప్రస్తావించడం హర్షణీయమని తెలంగాణ ఉద్యమకారుడు బొంకూరి సురేందర్ సన్నీ అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలలో రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలాన్ని కేటాయిస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

✦నిమజ్జనానికి క్రేన్ సౌకర్యం కల్పించాలి

కమాన్‌పూర్: మండలంలోని గుండారం రిజర్వాయర్‌లో గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేయడానికి సింగరేణి సంస్థ నుంచి భారీ క్రేన్ ఇప్పించాలని కోరుతూ గుండారం సర్పంచ్ ఆకుల ఓదెలు మంగళవారం మంథని ఆర్డీవో హనుమాన్ నాయక్, ఆర్జీ–3 జీఎం సుధాకర్‌రావుకు వినతిపత్రం ఇచ్చారు. నిమజ్జనానికి ఇబ్బందులు కలగకుండా భారీ క్రేన్ సమకూర్చాలని వినతిపత్రం అందజేశారు. ఉపసర్పంచ్ చంద్రమౌళి, నాయకులు రవి ఉన్నారు.

✦గాయపడిన గీత కార్మికుడిని ఆదుకోవాలి

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన గీత కార్మికుడు కోల రాజయ్య మూడు రోజుల క్రితం కల్లు తీయడానికి ఈత చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో రాజయ్య కాలు విరిగింది. ఆస్పత్రికిలో చికిత్స పొందుతున్నాడు. గాయపడిన రాజయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు డిమాండ్ చేశారు.

✦పెగడపల్లిలో ఉచిత వైద్యశిబిరం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లిలో కూనారం పీహెచ్‌సీ వైద్యులు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ భావన, హెచ్ఈవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

✦బీజేపీ నాయకుడికి షోకాజ్ నోటీస్ జారీ

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లికి చెందిన బొల్లంపల్లి సంతోష్‌గౌడ్ బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు తమ పార్టీ నాయకులపై సోషల్ మీడియలో వ్యతిరేక పోస్టింగులతో పార్టీ క్రమ శిక్షణ ఉల్లంఘిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ తెలిపారు. 16న నోటీస్ జారీ చేశారు. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీస్‌లో పేర్కొన్నారు.

✦డీజేలు వాడితే కఠిన చర్యలు

రామగిరి: వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలు వాడితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై కటికె రవిప్రసాద్ తెలిపారు. మండలంలోని డీజే నిర్వాహకులను మంగళవారం తహసీల్దార్ రాంచందర్‌రావు ఎదుట బైండోవర్ చేశారు.

✦శిక్షకుల ఎంపిక

రామగిరి: ఆర్జీ–3 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2023–24కు గాను వివిధ వృత్తి శిక్షణ కోర్సుల నిర్వహణకు శిక్షకుల ఎంపికకు మంగళవారం జీఎం కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనుభవం, నైపుణ్యం, అర్హతల ఆధారంగా శిక్షకులను ఎంపిక చేయనున్నట్లు ఎస్‌వోటూ జీఎం రఘుపతి తెలిపారు.

✦రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కొత్తకొండ సంజయ్ ఎంపికైనట్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆదివారం ఎన్టీపీసీలో జరిగిన జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో 2వేల మీటర్ల పరుగు పందెంలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. క్రీడాకారుడిని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, స్పోర్ట్స్ ఇన్‌చార్జి సునీల్ అభినందించారు.

✦కుమార్ సేవలు అభినందనీయం

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ కుక్క కుమార్ ఆధ్వర్యంలో ఆర్మీకి ఉచిత శిక్షణ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆదివరాహస్వామి ఆలయ చైర్మన్ ఇనగంటి ప్రేమలత కొనియాడారు. మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి కమ్యూనిటీ హాల్లో మంగళవారం అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు.

✦గణపతి హోమం

మంథని: మంథనిలోని రావులచెరువు కట్ట వీధిలోని హనుమాన్ ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన గణపతి హోమంలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఆదిదేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కాంక్షించారు. అంతకుముందు పట్టణంలోని మందాట, మహాబల యూత్ వినాయక మండపాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



సంఘీభావం తెలుపుతున్న శ్రీధర్‌బాబు

మంథని: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వారిని పర్మినెంట్ చేయాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఎమ్మెల్యే మద్దతు తెలిపారు. వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

అంగన్‌వాడీలకు బీఎస్పీ మద్దతు

మంథని: మంథనిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు బీఎస్పీ మద్దతు తెలిపింది. మంగళవారం ఆ పార్టీ ఉమ్మడి జిల్లా మహిళా జోనల్ కన్వీనర్ కుమ్మరి సవిత, నియోజకవర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ అంగన్‌వాడీ ఉద్యోగులను కలిశారు. ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ వినియోగదారుల సేవాకేంద్రం ప్రారంభం

జ్యోతినగర్/గోదావరిఖనిటౌన్: ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని టీఎస్ఎన్పీడీసీఎల్ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని గోదావరిఖని శారదానగర్‌లోని నూతన విద్యుత్ రెవెన్యూ కార్యాలయానికి మార్చినట్లు అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి గోదావరిఖని, డివిజనల్ ఇంజనీర్ మంథని, సూపరింటెండెంట్ ఇంజనీర్ పెద్దపల్లి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. రామగుండం నగరపాలక సంస్థ, మెడికల్ కళాశాల సమీపంలోని శారదానగర్ విద్యుత్ ఉప కేంద్రం(33/11 కేవీ సబ్ స్టేషన్)లో నూతనంగా నిర్మించిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయానికి మార్చినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలైన పాలన

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ పాలన వస్తేనే ప్రజలందరికీ మేలైన పాలన అందుతుందని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం పాలితం గ్రామంలో మంగళవారం గడపగడపకూ విజ్జన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు మేలు కలిగేలా కాంగ్రెస్ అధిష్టానం డిక్లరేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ఓటేసి అధికారం అప్పగించాలన్నారు. నాయకులు శ్రీనివాస్, సంతోష్, సంపత్, రాజయ్య, ఎడెల్లి శంకరయ్య, లక్ష్మణ్, రవి, రాకేశ్, రజనీకాంత్, రాజు, తిరుపతిరావు, స్వామి, మనోజ్, అశోక్ రాములు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

జులపల్లి: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణరావు అన్నారు. మండలంలోని కీచులాటపల్లెకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం పెద్దపల్లిలోని విజయరమణరావు స్వగృహంలో కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు వేల్పుల అనిల్, కుమార్, అంజయ్య, సది పాల్గొన్నారు.



ప్రచారంలో విజయరమణారావు

బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాల పనితీరును ఎండగట్టాలి

ఓదెల: బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాల పనితీరును ఎండగట్టాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. మండలంలోని పొత్కపల్లిలో మంగళవారం మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించారు. బీఎస్పీ ఏనుగు గుర్తు గురించి ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ జిల్లా కన్వీనర్ పూరెల్ల స్వప్నగౌడ్, నియోజకవర్గ కోశాధికారి ఎండీ రియాజ్, మండల కోకన్వీనర్ మేకల శోభ, నాయకులు కళ్యాణ మహేశ్, బోయ సది, సతీశ్, ఎండీ పాషా, లక్ష్మి పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలులో జాప్యం వద్దు

పెద్దపల్లిరూరల్: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలుచేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని, ఈ నిర్ణయాన్ని జాప్యం లేకుండా వచ్చే ఎన్నికల నుంచే అమలు చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష కోరారు. పెద్దపల్లిలో ఆమె ప్రకటన విడుదల చేశారు.

గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవా

ఎలిగేడు: మండలంలోని 12 గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాపై అవగాహన ర్యాలీలు, మానవహారం నిర్వహించి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఉపసర్పంచ్ కొప్పుల మహేశ్, వార్డు సభ్యులు మేర శ్రీనివాస్, పాలగాని సతీశ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓదెల: మండలంలోని పొత్కపల్లి హైస్కూలు, ఓదెల కస్తూర్బా బాలికల పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు జరిగాయి. ఎంపీడీవో జి.సత్తయ్య, హెచ్‌ఎం సమ్మన్న, ఎంపీవో వాజీద్, కార్యదర్శి మహ్మద్ జాహీద్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతోపాటు మంగపేట, పెగడపల్లి గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో రామ్మోహనా చారి, ఎంపీవో గోవర్ధన్, సర్పంచులు సుజాత, మంగ, కార్యదర్శులు సౌజన్య, రాజ్‌కుమార్, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్యాం, హెచ్‌ఎంలు సుదర్శన్, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



దీక్షలో మాట్లాడుతున్న మంథని చందు

మంథని: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని, దానికి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి మంథని చందు డిమాండ్ చేశారు. మంగళవారం మంథనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రధానికి లేఖలు రాసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. మంథనిలో చేపట్టిన 9వ రోజు దీక్షలో చందుతోపాటు మండల కన్వీనర్ పొట్ల రమేశ్, మండల అధికార ప్రతినిధి లింగయ్య, తదితరులు ఉన్నారు.